# శాతవాహనుల సామంతుడు... ఇక్ష్వాకు రాజ్య స్థాపకుడు

## ఇక్ష్వాకులు

- తెలంగాణను పరిపాలించిన రెండవ చారిత్రక రాజవంశం ఇక్ష్వాకులు. శాతవాహన రాజుల్లో చివరివాడైన మూడో పులోమావి తర్వాత శాతవాహన సామ్రాజ్యం విచ్ఛిన్నం కావడంతో శాతవాహన సామ్రాజ్య శిథిలాలపై వీరి సామంతులు అనేక చిన్న స్వతంత్ర రాజ్యాలను స్థాపించుకున్నారు. అందులో ఇక్ష్వాకులు ఒకరు. వీరు తెలంగాణలోని నాగార్జునకొండ సమీపంలోని విజయపురిని రాజధానిగా చేసుకుని కృష్ణానదికి ఇరువైపులా ఉన్న తీరాంధ్ర దేశాన్ని సుమారు వందేండ్లు పరిపాలించారు. వీరికాలంలో బౌద్ధ మతానికి స్వర్ణయుగం అని చెప్పవచ్చు.

**ఇక్ష్వాకులు**

- ఇక్ష్వాకు అనే పేరు ఇక్షు అనే పదం నుంచి వచ్చినది. ఇక్షు అంటే చెరకు అని అర్థం.
- వీరు మొదట శాతవాహనులకు సామంతులుగా ఉండేవారు. దీనికి సంబంధించిన విషయాన్ని తెలియజేసే శాసనం– **అల్లూరు శాసనం**
- అల్లూరు శాసనాన్ని జారీ చేసింది – **వీరపురుషదత్తుడు**
- పురాణాల ప్రకారం వీరిని శ్రీపర్వతీయులని, ఆంధ్ర భృత్యులని పేర్కొంటారు. వీరు శ్రీరాముని వంశస్తులుగా, సూర్య వంశీయులుగా ప్రసిద్ధిగాంచారు.
- వీరి రాజధాని విజయపురి/శ్రీపర్వతం/నాగార్జునకొండ
- వీరు కృష్ణా, గుంటూరు, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్ ప్రాంతాలను సుమారు 100 ఏండ్లు పరిపాలించారు
- వీరు పరిపాలించిన ప్రాంతాలపై పురావస్తు శాస్త్రవేత్తల మధ్య భేదాభిప్రాయాలు ఉన్నాయి. కొందరు కృష్ణా, గోదావరి మధ్య ప్రాంతాన్ని పరిపాలించారు. అంటే కొందరు కేవలం కృష్ణా నదికి ఇరువైపుల మాత్రమే పరిపాలించారని అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

| ఇక్ష్వాకులు– | విశేషాలు |
|---|---|
| రాజధాని – | విజయపురి |
| కులం – | క్షత్రియులు |
| మొదటి రాజు– | వాసిష్ఠీపుత్ర శ్రీ శాంతమూలుడు |
| రాజలాంఛనం– | సింహం |
| రాజభాష – | ప్రాకృతం |
| ప్రధాన మతం – | వైదిక మతం /శైవమతం |
| ఆదరించిన మతం– | బౌద్ధమతం |
| ఆరాధ్య దైవం – | కార్తికేయస్వామి |
| ప్రసిద్ధ శిల్పం– | మాందాత శిల్పం |
| సామంతులు– | కులహాలులు |
| గొప్పరాజు– | వీరపురుషదత్తుడు |
| చివరిరాజు– | రుద్రపురుషదత్తుడు |

- ఇక్ష్వాకుల గురించి తెలుసుకోవడానికి ఉపయోగపడిన ముఖ్య ఆధారాలు.. పురాణాలు, జైన ధర్మామృతం, అశ్వఘోషుడి బుద్ధ చరితం, ఇక్ష్వాకు రాజుల శాసనాలు, వేదశ్రీ, కొండ బాలశ్రీ, శాంతిశ్రీ శాసనాలు ప్రధానమైనవి.
- జైన ధర్మామృతం అనేది జైనుల వాఙ్మయానికి చెందిన కావ్యం. దీనిలో ఇక్ష్వాకుల గురించి పేర్కొన్నారు. వీరు దక్షిణాపథానికి వలస వచ్చారని, వీరి కాలంలో పంచాంగం అంటే తిథి, వార, నక్షత్రాలతో కూడి ఉండేదని ఈ పుస్తకంలో ఉంది.
- నాగార్జునకొండ, ఫణిగిరి, జగ్గయ్యపేటలో లభించిన బ్రాహ్మీలిపిలోగల ప్రాకృత శాసనాలే ముఖ్యమైన ఆధారాలు.
- నల్లగొండ జిల్లాలోని ఫణిగిరి, ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో ఇక్ష్వాకులకు సంబంధించిన నాణేలు లభించాయి. నాగార్జునకొండలో 148 శాతవాహన నాణేలు దొరికాయి.

**నోట్:** ఇక్కడ రోమన్ చక్రవర్తుల, రాణుల నాణేలు దొరికాయి. టైబీరియస్ హెడ్రియాన్, ఫాస్టేనా రాణి నాణేలు నాగార్జునకొండ, ఏలేశ్వరంలో దొరికాయి.

- ఇక్ష్వాకుల అధికారి ఎలిసిరి తన పేరు మీదుగా నల్లగొండ జిల్లాలోని ఏలేశ్వరాలయాన్ని నిర్మించారు
- ఇక్ష్వాక రాజు యశోధరుడు వేంగీ ప్రతిపాలపురం/భట్టిప్రోలును నిర్మించినట్లు తెల్పినది

**ఇక్ష్వాకుల ప్రత్యేకతలు**

- హిందూ దేవాలయాల నిర్మాణం ప్రారంభించిన మొదటి రాజవంశం
- సంస్కృతంలో శాసనాలను జారీ చేసిన తొలి రాజవంశం
- శాసనాలలో తొలిసారి శిల్పుల పేర్లు, మాసం, తేదీలను ముద్రించిన తొలి రాజవంశం
- మాతృదేవతారాధన వీరి కాలంలోనే ప్రారంభమైంది
- నిర్బంధ సతీసహగమనం వీరి కాలంలోనే ప్రారంభమైనది



డీఎస్సీ, గ్రూప్స్ ప్రత్యేకం
చరిత్ర కంటెంట్

| | |
|---|---|
| బిరుదు– | దక్షిణాది అశోకుడు |
| తల్లి – | మాధురీ దేవి/మాఠరీ దేవి |
| చెల్లెలు– | అడవి శాంతిశ్రీ |
| కూతురు– | కొండ బాలశ్రీ |

**వాసిష్ఠీ పుత్ర శ్రీశాంతమూలుడు**

- ఇతడు ఇక్ష్వాకు సామ్రాజ్య స్థాపకుడు. మొదట ఇతడు శాతవాహనులకు సామంతుడు. ఇతడు శాతవాహన రాజైన మూడో పులోమావిని ఓడించి ఇక్ష్వాక రాజ్యస్థాపన చేశాడు
- కాలం– 225 ఏడీ–245
- ఇతడి గురించి వివరించే శాసనాలు– రెంటాల, దాచేపల్లి, కేశానపల్లి, నాగార్జునకొండ
- ఇతడు వైదిక బ్రాహ్మణ మతాభిమాని
- ఇతడు వైదిక బ్రాహ్మణ మతాభిమాని, ఆరాధ్య దైవం కార్తికేయుడు,

## ఎహుబల శాంతమూలుడు

- ఇతడు వీరపురుషదత్తుడి కుమారుడు. ఇతడిని రెండవ శాంతమూలుడు అని కూడా అంటారు
- ఇతని కాలం నుంచి శాసనాల్లో సంస్కృతం వాడటం మొదలైంది. దక్షిణ భారతదేశంలో తొలి సంస్కృత శాసనం నాగార్జునకొండ శాసనం
- ఇతడి కాలంలోనే హిందూ దేవాలయాల నిర్మాణం ప్రారంభమైంది

**నిర్మించిన దేవాలయాలు:** పుష్ప భద్రేశ్వరస్వామి ఆలయం (ఇతడి తండ్రి ఈ దేవాలయ నిర్మాణం ప్రారంభించగా ఇతడు పూర్తిచేశాడు), అష్ట భజనారాయణస్వామి ఆలయం, కార్తికేయుని ఆలయం, నందికేశ్వర ఆలయం, నవగ్రహ, కుబేర ఆలయాలు, హారతీ దేవాలయం, కుమారస్వామి ఆలయం

- ఇతడి కాలంలో వైదిక, బౌద్ధమతాలు రెండూ కొనసాగాయి
- ఇక్ష్వాకుల్లో ఎక్కువ కాలం పరిపాలించిన రాజు
- ఇతని కాలం నాటి ప్రాకృత శాసనం– గుమ్మడి గుర్రు శాసనం

**రుద్రపురుష దత్తుడు**

- ఇతడు ఎహువల శాంతమూలుడి కుమారుడు
- ఇక్ష్వాక వంశంలో చివరిరాజు
- ఇతడిని పల్లవరాజైన సింహవర్మ ఓడించి రాజ్యాన్ని ఆక్రమించాడు. ఈ విషయాన్ని తెలియజేసే శాసనం – మంచికల్లు శాసనం. దీన్ని జారీచేసింది పల్లవ వీరకూర్చ వర్మ
- ఇక్ష్వాకుల రాజ్యపతనాన్ని గురించి పేర్కొన్న శాసనం – మైదవోలు శాసనం (శివస్కంద వర్మ)

**ఇక్ష్వాకుల పరిపాలన వ్యవస్థ**

- కొద్దిపాటి మార్పులతో వీరు శాతవాహనుల పాలనను అనుసరించారు
- రాజ్యానికి రాజు సర్వాధికారి
- ఇక్ష్వాకులు రాజ్యాన్ని రాష్ట్రాలుగా విభజించారు. అమరావతి, అల్లూరు శాసనాల్లో 'రఠ'ల (రాష్ట్రాల) ప్రస్తావన ఉంది. కొన్ని గ్రామాల సముదాయమే రాష్ట్రం. రాష్ట్రం శాతవాహనుల పాలనలోని 'ఆహారం'నకు సమానమైన విభాగం
- రాజ్యాలను ఆహారాలుగా, ఆహారాలను గ్రామాలుగా విభజించారు
- ఐదు గ్రామాలను 'గ్రామపంచక'గా పిలిచేవారు
- మహాగ్రామ అనే విభాగం మహాగ్రామిక అనే ఉద్యోగి ఆధ్వర్యంలో ఉండేది
- ఇక్ష్వాకుల శాసనాలు గ్రామాధికారిని 'తలవర' అని పేర్కొంటున్నాయి.

ఉజ్జయినిలోని మహాసేనుని భక్తుడు

- ఇతడు చేసిన యాగాలు: రాజసూయ, అశ్వమేధ, వాజపేయ
- ఇతడికి శతసహస్రహాలక, మహా దానవతి, గోశత సహస్ర, దక్షిణాధిపతి, విరూపాక్ష కార్తికేయ భక్త, సర్వార్థేషు అప్రత్యత సంకల్పష్య అనే బిరుదులు ఉన్నాయి
- ఇతని సోదరీమణులు– శాంతిశ్రీ, హర్మ్యశ్రీ. వీరు బౌద్ధమత విశ్వాసకులు.
- ఇతని కుమారుడు– వీరపురుషదత్తుడు

**శ్రీ వీరపురుషదత్తుడు**

- శ్రీశాంతమూలుని కుమారుడు
- ఇతని తల్లి మాధురీ దేవి పేరుమీదుగా మాధురీ పుత్ర/మాఠరీ పుత్ర వీరపురుషదత్తుడుగా ప్రసిద్ధి
- భార్యలు– భట్టి మహాదేవి, రుద్రభట్టారిక, బాపిశ్రీ, షష్టిశ్రీ, మేనత్త శాంతిశ్రీ కూతురును కూడా వివాహం చేసుకున్నాడు
- బౌద్ధ మతం స్వీకరించిన ఏకైక ఇక్ష్వాక రాజు
- నాగార్జునకొండను దక్షిణ గయగా పిలవడం జరిగింది
- ఇతడి కాలంలోనే మేనత్త కూతుర్లను వివాహం ఆడే సంప్రదాయం ప్రారంభమైంది
- వీరపురుషదత్తుడి కాలంలో బౌద్ధ బిక్షువుల కోసం శ్రీపర్వతంలోని చైత్యగుహాలో ఒక చతుశ్శాల నిర్మించబడింది
- హ్యుయాన్‌త్సాంగ్ ప్రకారం వీరపురుషదత్తుడి కాలంలో విజయపురిలో భావవివేకుడు అనే బౌద్ధ తర్కవాది నివసించేవాడు.
- భావవివేకుడు స్వాతంత్రిక మాధ్యమికవాది. ఇతడి రచనలు– సాంఖ్యాయన గర్భ, తర్క జ్వాల

**శ్రీ వీరపురుషదత్తుడు వేయించిన శాసనాలు**

- అల్లూరు శాసనం
- ఉప్పుగొండూరు శాసనం
- అమరావతి శాసనం
- నాగార్జునకొండ శాసనం
- జగ్గయ్యపేట శాసనం

## జన్యు సవరణ ప్రక్రియలో సరికొత్త మార్గం




- జన్యు సవరణ ప్రక్రియలో వాడే అత్యంత కీలకమైన ప్రొటీన్ 'కాస్9'ను ఇప్పటిదాకా శాస్త్రజ్ఞులు 'స్ట్రెప్టోకోకస్ ప్యోజీన్స్' అనే బ్యాక్టీరియా నుంచి తీసుకుంటున్నారు. అయితే ఇప్పుడు అలా కాకుండా మన దేశానికి చెందిన కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్–ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జీనోమిక్స్ అండ్ ఇంటిగ్రేటివ్ బయాలజీ (CSIR–IGIB) శాస్త్రజ్ఞులు, ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి (LVPEI) వైద్యులు కలిసి 'ఫ్రాన్సిసెల్లా నోవిసిడా' అనే బ్యాక్టీరియమ్ నుంచి సేకరించారు.
- జన్యువ్యాధుల నిర్ధారణలో, వాటికి సమర్థంగా చికిత్స చేయడంలో ఈ కొత్త ప్రొటీన్ చాలా మెరుగ్గా పనిచేస్తుందని, రకరకాల జన్యువ్యాధుల చికిత్సలో కీలకపాత్ర పోషిస్తుందని LVPEI వైద్యులు వెల్లడించారు.
- చిన్నవయసు నుంచే కంటిచూపును తగ్గించే 'లేబర్స్ కంజెనిటల్ అమరోసిస్ టైప్ 2(LCA–2)' అనే జన్యుసమస్యతో బాధపడుతున్న ఓ చిన్నారికి ఈ కొత్త విధానం ద్వారా ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి వైద్యులు కంటిచూపును సమర్థంగా మెరుగుపరిచారు.

సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ, హైదరాబాద్ సౌజన్యంతో...

## విద్య, ఉద్యోగ సమాచారం

### నాన్ ఫ్యాకల్టీ పోస్టులు

**యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 52
- **పోస్టులు:** గ్రూప్ ఏ (సీనియర్ సిస్టమ్ అనలిస్ట్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, నెట్‌వర్క్ ఇంజినీర్ తదితరాలు), గ్రూప్ బీ (సెక్షన్ ఆఫీసర్, ఏఈ, పర్సనల్ అసిస్టెంట్ తదితరాలు), గ్రూప్ సీ (టెక్నికల్ అసిస్టెంట్, ఆఫీస్ అసిస్టెంట్ తదితరాలు)
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 19
- **వెబ్‌సైట్:** https://uohyd.ac.in

### ఐఐసీటీలో....

**హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్-ఐఐసీటీలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 23
- **పోస్టులు:** రీసెర్చ్ అసిస్టెంట్, సీనియర్ ప్రాజెక్ట్ అసోసియేట్ తదితరాలు
- **ఎంపిక:** వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా
- **ఇంటర్వ్యూ తేదీ:** జూలై 16
- **వెబ్‌సైట్:** www.iictindia.org

### ఐఐఎంఆర్‌లో...

**హైదరాబాద్‌లోని ఐసీఏఆర్-ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ (ఐఐఎంఆర్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 6
- **పోస్టులు:** యంగ్ ప్రొఫెషనల్స్, ప్రాజెక్ట్ అసిస్టెంట్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ తదితరాలు
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **ఇంటర్వ్యూ తేదీ:** జూలై 18, 19, 22
- **వెబ్‌సైట్:** www.millets.res.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- డీఎస్సీ : జాగ్రఫీ, గ్రూప్స్: సైన్స్ కంటెంట్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ఎన్‌సీఎఫ్-2005 ప్రతిపాదించిన ప్రధాన మార్పు?




డీఎస్సీ ప్రత్యేకం
విద్యా చారిత్రక దృక్పథాలు

### జూన్ 24 తరువాయి

5. కలకత్తా, మద్రాస్, బొంబాయి విశ్వవిద్యాలయాల స్థాపన?
   ఎ) 1858 బి) 1857
   సి) 1853 డి) 1856
6. హిందీని తప్పనిసరి చేయాలని ప్రతిపాదించిన కమిషన్?
   ఎ) సెకండరీ విద్యాకమిషన్
   బి) 1986 విద్యావిధానం
   సి) కొఠారి కమిషన్
   డి) 1948 విశ్వవిద్యాలయ కమిషన్
7. ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య 6 నుంచి 10 సం.ల పిల్లలకు ప్రవేశపెట్టాలని మొదట సూచించింది?
   ఎ) 1968 విద్యావిధానం
   బి) కొఠారి కమిషన్
   సి) గోపాలకృష్ణ గోఖలే తీర్మానం
   డి) ఈశ్వర్‌భాయ్ పటేల్ కమిషన్
8. సాంఘిక ఉపయోగ ఉత్పాదక కృత్యాలను ప్రవేశపెట్టాలని సూచించిన కమిషన్?
   ఎ) జనార్దన్ రెడ్డి కమిషన్
   బి) హర్టాగ్ కమిటీ
   సి) మొదలియార్ కమిటీ
   డి) ఈశ్వర్‌భాయ్ పటేల్ కమిషన్
9. గ్రామీణ విశ్వవిద్యాలయాలను స్థాపించాలని ప్రతిపాదించిన కమిషన్?
   ఎ) సార్జంట్ కమిషన్
   బి) రాధాకృష్ణన్ కమిషన్
   సి) సెకండరీ విద్యా కమిషన్
   డి) శాడ్లర్ కమిషన్
10. ఏ కమిటీ సిఫారసుల ఆధారంగా ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలను విస్తారంగా నెలకొల్పింది?
   ఎ) 1986 విద్యావిధానం
   బి) హంటర్ కమిషన్
   సి) కొఠారి కమిషన్
   డి) మొదలియార్ కమిషన్
11. పూర్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయిలో హోంవర్క్, స్కూల్ బ్యాగ్ నిషేధించాలని సూచించిన కమిటీ?
   ఎ) జనార్దన్ రెడ్డి కమిటీ
   బి) మాల్కం ఆదిశేషయ్య కమిటీ
   సి) ఈశ్వర్‌బాయ్ పటేల్ కమిటీ
   డి) యశ్‌పాల్ కమిటీ
12. మొదలియార్ కమిషన్ సూచనలు?
   ఎ) 5+3+4+3 విద్యావిధానం
   బి) హయ్యర్ సెకండరీ వరకు మాతృభాషలో బోధన
   సి) బహుళార్థ సాధక పాఠశాలల ఏర్పాట్లు
   డి) పైవన్నీ
13. వృథా, స్తబ్ధతల నిర్మూలనకు ప్రాధాన్యం ఇచ్చిన కమిటీ?
   ఎ) అబాట్ ఉడ్ నివేదిక
   బి) శాడ్లర్ కమిటీ
   సి) హర్టాగ్ కమిటీ
   డి) గోఖలే తీర్మానం
14. కొఠారి కమిషన్ సూచనలు?
   ఎ) విద్య జాతీయ వికాసం/ అభివృద్ధి
   బి) భారతదేశ గమ్యం తరగతి గదుల్లో రూపుదిద్దుకుంటుంది
   సి) ఉపాధ్యాయ శిక్షణ సంస్థలు 230 పని దినాలు పనిచేయాలి
   డి) పైవన్నీ
15. జతపరచండి.

| | |
|---|---|
| ఎ. లెర్నింగ్ టు డు | 1. ఆచార్య రామ్మూర్తి కమిటీ |
| బి. భార రహిత అభ్యసనం | 2. జాతీయ విద్యా విధానం |
| సి. విద్యారంగంలో సవాళ్లు భవిష్యత్ దృక్పథం | 3. డా. మాల్కం ఆదిశేషయ్య |
| డి. గాంధీ | 4. యశ్‌పాల్ కమిటీ |

   ఎ) ఎ–2, బి–1, సి–3, డి–4 బి) ఎ–1, బి–2, సి–3, డి–4
   సి) ఎ–3, బి–4, సి–2, డి–1 డి) ఎ–3, బి–4, సి–1, డి–2
16. వార్ధా ప్రణాళిక ప్రవేశపెట్టిన సంవత్సరం?
   ఎ) 1937 బి) 1964–66 సి) 1947 డి) 1929
17. జతపరచండి.

| | |
|---|---|
| ఎ. బిస్మిల్లా | 1. ముక్తిమోక్షం పొందడానికి ఉపయోగపడే విద్య |
| బి. సమనేరులు | 2. గోయింగ్ ఫోర్త్ |
| సి. పబ్బజ్జ | 3. బౌద్ధ విద్యా విధానంలో శిష్యరికం స్వీకరించిన వారిని |
| డి. ఆయుష్మికం | 4. మహ్మదీయుల మక్తబ్‌లలో ప్రవేశ ఉత్సవం |

   ఎ) ఎ–3, బి–4, సి–1, డి–2 బి) ఎ–1, బి–2, సి–3, డి–4
   సి) ఎ–2, బి–1, సి–3, డి–4 డి) ఎ–4, బి–3, సి–2, డి–1
18. జతపరచండి.

| | |
|---|---|
| ఎ. లార్డ్ హోర్డింగ్ | 1. హంటర్ కమిషన్ 1882 |
| బి. లార్డ్ రిప్పన్ | 2. ప్రాతిపదిక విద్య 1937 |
| సి. లార్డ్ కర్జన్ | 3. ఉడ్స్ డిస్పాచ్ 1854 |
| డి. గాంధీ | 4. విశ్వవిద్యాలయ కమిషన్ 1902 |

   ఎ) ఎ–1, బి–3, సి–2, డి–4 బి) ఎ–2, బి–4, సి–1, డి–3
   సి) ఎ–3, బి–1, సి–4, డి–2 డి) ఎ–1, బి–2, సి–3, డి–4
19. శ్రవణం, మననం, నిధి ధ్యాసనం ఏ మతం అభ్యసన ప్రక్రియ?
   ఎ) బౌద్ధం బి) ముస్లిం
   సి) వేదకాలం విద్యా విధానం
   డి) పైవేవీ కాదు
20. ప్రీ ప్రైమరీ, పూర్వ ప్రాథమిక విద్య సూచించిన కమిటీ?
   ఎ) హంటర్ కమిషన్
   బి) సార్జంట్ నివేదిక
   సి) వార్ధా కమిటీ డి) శాడ్లర్ కమిషన్
21. ఎన్‌సీఎఫ్–2005 ప్రకారం ఉపాధ్యాయుని పాత్ర?
   ఎ) నాయకుడు
   బి) అనుసంధానకర్త
   సి) నిర్దేశకుడు డి) పైవన్నీ
22. ఎన్‌సీఎఫ్–2005 ప్రతిపాదించిన ప్రధాన మార్పు?
   ఎ) విస్తృత సామాజిక పరిసరాల్లో అభ్యసనం
   బి) పుస్తకాల గదిలో అభ్యసనం
   సి) తరగతి గదిలో అభ్యసనం
   డి) ఉపాధ్యాయుని పర్యవేక్షణలో అభ్యసనం
23. ఎన్‌సీఎఫ్–2005 ప్రకారం మూల్యాంకనం స్వభావం ఎలా ఉండాలి?
   ఎ) నిరంతరం బి) రూపణం
   సి) సంచిత డి) పైవన్నీ
24. పిల్లవాడిని ఏ విధంగా చూడటం సరైన ధోరణి?
   ఎ) శిక్షణ పొందే ప్రాణిగా
   బి) ప్రోగ్రాంను నిక్షిప్తం చేసే కంప్యూటర్‌గా
   సి) నిరంతర స్వీయజ్ఞాన నిర్మాణాకర్తగా
   డి) భావిమానవుడిగా
25. ఎలిమెంటరీ విద్యా లక్షణం కానిది?
   ఎ) పిల్లవాడి భాష సామర్థ్యాన్ని పెంచడం
   బి) బయట ప్రపంచంలో వ్యవహరించడానికి భాషను ఉపయోగించడం
   సి) మాతృభాషపై నిర్లక్ష్యం
   డి) అభ్యసనకు కావాల్సిన ఆత్మ విశ్వాశాన్ని పిల్లవాడిలో పెంపొందించడం

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 5.బి | 6.ఎ | 7.సి | 8.డి |
| 9.బి | 10.బి | 11.డి | 12.డి |
| 13.సి | 14.డి | 15.సి | 16.ఎ |
| 17.డి | 18.సి | 19.సి | 20.బి |
| 21.బి | 22.ఎ | 23.ఎ | 24.సి |
| 25.సి | | | |

### ఉపాధ్యాయుల సాధికారత

1. ఉపాధ్యాయ సాధికారత ఏ స్థాయిలను ప్రభావితం చేస్తుందని విద్యావేత్తల అభిప్రాయం?
   ఎ) ఉపాధ్యాయుని స్థాయి
   బి) పాఠశాల స్థాయి
   సి) ప్రభుత్వ స్థాయి డి) ఎ, బి
2. ఉపాధ్యాయ సాధికారత పెంపునకు సర్వశిక్షా అభియాన్‌లో తోడ్పడిన కార్యక్రమం?
   ఎ) ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో బోధించడానికి ఏర్పాటు
   బి) విద్యాబోధనకు అవసరమైన సదుపాయాల కల్పన
   సి) పరిశోధన, మూల్యాంకనానికి అవకాశం డి) పైవన్నీ
3. ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక విద్యాపథకం ఆశయాలు?
   ఎ) ప్రాథమిక విద్యలో నాణ్యత పెంచడం
   బి) అభివృద్ధి పరచిన నమూనాల్లో పాఠశాలల భవనాల నిర్మాణాలు చేపట్టడం
   సి) ఉపాధ్యాయ బోధన సామర్థ్యాల మెరుగుదల, సార్వత్రిక నమోదు, సార్వత్రిక నిలుపుదల డి) పైవన్నీ
4. జిల్లా ప్రాథమిక విద్యాపథకం ద్వారా కింది వాటిలో ఉపాధ్యాయ సాధికారతకు దోహదం చేసిన అంశాలు?
   ఎ) పాఠశాలకు బోధన గ్రాంటు ఇచ్చి అభ్యసన ప్రక్రియ మెరుగుపరచుటకు
   బి) వృత్యంతర శిక్షణ ఇవ్వడం
   సి) ఉపాధ్యాయ కేంద్ర సమావేశాలు నిర్వహించి బోధన సమస్యలు పరిష్కరించడం
   డి) పైవన్నీ
5. సర్వశిక్షా అభియాన్‌లో బాలబాలికల వయోపరిమితి?
   ఎ) 5–8 సంవత్సరాలు
   బి) 6–14 సంవత్సరాలు
   సి) 8–12 సంవత్సరాలు
   డి) 3–5 సంవత్సరాలు
6. దేశవ్యాప్తంగా మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కృషిచేస్తున్న సంస్థ?
   ఎ) NCTE బి) CCRT
   సి) NCERT డి) SCERT
7. కేంద్రీయ విద్యా సాంకేతిక సంస్థను ప్రారంభించిన సంవత్సరం?
   ఎ) 1986 బి) 1983
   సి) 1982 డి) 1993
8. ఏ సంస్థ దక్షిణాది రాష్ట్రాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ప్రత్యేకంగా వృత్యంతర శిక్షణా తరగతులు నిర్వహిస్తుంది?
   ఎ) DIET బి) SCERT
   సి) SIET డి) RIE
9. 'Movere' అనే పదం ఏ భాష నుంచి వచ్చింది?
   ఎ) ఇంగ్లిష్ బి) ఫ్రెంచ్
   సి) గ్రీక్ డి) లాటిన్
10. ఉపాధ్యాయులకు ప్రేరణ కలిగించే అంతర్గత కారకం?
   ఎ) బహుమతులు బి) ఆరోగ్యం
   సి) వృత్తి సంతృప్తి
   డి) ఉన్నత విద్యార్హత
11. క్యాష్‌బుక్‌లో నమోదు చేసే అంశం?
   ఎ) స్టాక్ పంపిణీ
   బి) వనరుల వినియోగం
   సి) అడ్మిషన్ వివరాలు
   డి) నగదు లావాదేవీలు
12. ఉపాధ్యాయునికి ప్రేరణ పెంపొందించే అంశాలు?
   ఎ) ఉద్యోగ భద్రత బి) వేతనం
   సి) గుర్తింపు డి) హోదా
13. కింది వాటిలో 'కరదీపిక'లను ఉపాధ్యాయులకు అందించే సంస్థ?
   ఎ) NCERT బి) NCTE
   సి) SCERT డి) CCRT
14. పాఠశాల సముదాయం అంటే?
   ఎ) సిబ్బంది సమూహం
   బి) విద్యార్థుల సమూహం
   సి) నిర్ణీత పరిధిలో 10 లేదా 12 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను సమీపంలోని సెకండరీ పాఠశాలకు అనుసంధానించి ఒక కూటమిగా ఏర్పరచడం
   డి) పైవన్నీ
15. కింది వాటిలో ఏ సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖకు అనుబంధంగా పని చేసే సంస్థ?
   ఎ) SIET బి) NCERT
   సి) SRC డి) SCERT

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 1.డి | 2.డి | 3.డి | 4.డి |
| 5.బి | 6.బి | 7.సి | 8.డి |
| 9.డి | 10.సి | 11.డి | 12.సి |
| 13.బి | 14.సి | 15.డి | |

### సమ్మిళిత విద్య

1. RCI అనే సంస్థ ఏర్పాటైన సంవత్సరం?
   ఎ) 1966 బి) 1982
   సి) 1986 డి) 1968
2. ప్రత్యేక అవసరం ఉన్న సంస్థ?
   ఎ) NRBC బి) SRBC
   సి) KGBV డి) RCI
3. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఫిజికల్లీ హ్యాండిక్యాప్డ్ సంస్థ ఎక్కడ ఉంది?
   ఎ) డెహ్రాడూన్ బి) న్యూఢిల్లీ
   సి) చెన్నై డి) బెంగళూరు
4. ఆల్బినిజం అంటే?
   ఎ) వినికిడి లోపం బి) దృష్టి లోపం
   సి) మందబుద్ధి
   డి) ఒకరకమైన రంగు లోపం
5. దూరదృష్టిని కొలవడానికి వైద్యులు ఉపయోగించేది?
   ఎ) స్నెలెన్స్ బి) కీస్టోన్ టెస్ట్ ఆఫ్ విజన్
   సి) ఆర్థోరేటర్ డి) పైవన్నీ
6. దృష్టిలోపాన్ని కార్ల్ ఎన్ని రకాలుగా వర్గీకరించారు?
   ఎ) 6 బి) 4 సి) 5 డి) 3

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 1.సి | 2.డి | 3.బి | 4.డి |
| 5.ఎ | 6.బి | | |

తెలుగు అకాడమీ సౌజన్యంతో...